



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, జూలై 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## విద్యార్థుల మరణాలకు సర్కార్‌దే బాధ్యత: కెటిఆర్

**రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ : రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలంలో వెయ్యికి పైగా ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు

(మిగతా 2వ పేజీలో)

# భూమిపైకి శుభాంశు శుక్లా

**18 రోజులపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపి క్షేమంగా భూమిపైకి చేరుకున్న భారత వ్యోమగామి**

**భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం పసిఫిక్ మహాసముద్రంలో దిగిన డ్రాగన్ 'గ్రేస్' వ్యోమనౌక**

**పరీక్షల నిమిత్తం శుభాంశు బృందం క్వారంటైన్‌కు తరలింపు**

**మానవసహిత అంతరిక్ష యాత్రలకు భారీ ఊపు**

**శుభాంశుకు దేశవ్యాప్తంగా అభినందనల వెల్లువ.. భారత్ పేరును విశ్వవ్యాప్తంగా రెపరెపలాడించారన్న రాష్ట్రపతి, ప్రధాని**



న్యూఢిల్లీ: భారత అంతరిక్ష చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అద్భుతమైన అధ్యాయానికి ఘనమైన ముగింపు లభించింది. మన వ్యోమగామి, వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా 18 రోజుల అంతరిక్ష యాత్రను విజయవంతంగా ముగించుకుని అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి క్షేమంగా తిరిగొచ్చారు. ఆయనతో పాటు యాగ్జియం-4 మిషన్ బృందంలోని మరో ముగ్గురు వ్యోమగాములను తీసుకుని స్పేస్ ఎక్స్ డ్రాగన్ 'గ్రేస్'వ్యోమనౌక భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4:45 గంటలకు ఐఎస్ఎస్ నుంచి విడివడి నింగి నుంచి నేలకేసి సుదీర్ఘయానం ప్రారంభించడం తెలిసిందే. 22.5 గంటల ప్రయాణం అనంతరం షెడ్యూల్ ప్రకారం అది మంగళవారం తెల్లవారుజామున 2.31 గంటలకు (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:02కు) అమెరికాలో దక్షిణ కాలిఫోర్నియాలోని శాన్‌డీగో తీర సమీపంలో పసిఫిక్ సముద్ర జలాల్లో విజయవంతంగా దిగింది. తర్వాత కాసేపటికే ముందుగా అమెరికాకు చెందిన మిషన్ కెప్టెన్ పెగ్గీ వాట్సన్ డ్రాగన్ క్యాప్సూల్ నుంచి బయటికొచ్చారు. మిషన్ పైలట్‌గా వ్యవహరించిన 39 ఏళ్ల శుభాంశు, ఆ తర్వాత కొద్ది నిమిషాలకే నిండైన చిరునవ్వుల నడుమ బయటికి వచ్చి దేశవాసులను ఉద్దేశించి చేతులూపుతూ అభివాదం చేశారు. అప్పటిదాకా దేశవ్యాప్తంగా టీవీ తెరలకు అతుక్కుపోయి ఉత్కంఠభరితంగా

(మిగతా 2వ పేజీలో)



## చంపేసి.. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి..

**వేధిస్తున్న భర్తను అంతంచేయాలని భార్య నిర్ణయం**

**సోదరుడు, ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన భార్య**

యాదాద్రి : భర్త వేధింపులతో విసిగిపోయిన ఆమె.. తన సోదరుడు, ప్రియుడితో కలిసి భర్తను హత్యచేసింది. కారుతో ఢీకొట్టి చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి.. చివరకు పోలీసులకు దొరికిపోయారు. మంగళవారం భువనగిరి డీసీపీ ఆకాంష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వామి(36)కి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన పొట్టెపాక మహేశ్ సోదరి స్వాతితో వివాహమైంది. వీరికి

(మిగతా 2వ పేజీలో)



## బనకచర్లను పక్కన పెట్టండి

**ఆ ప్రాజెక్టును ముఖ్యమంత్రుల సమావేశ ఎజెండాలో చేర్చడానికి వీల్లేదు**

**అభ్యంతరాలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు దీనిపై ఏ రకంగానూ చర్చించొద్దు**

**కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ లేఖ**

హైదరాబాద్: పర్యావరణ మదింపు కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథార్టీ... ఇలా అన్ని సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిప్పి పంపడమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టానికి విరుద్ధంగా ఉన్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును ముఖ్యమం త్రుల సమావేశ ఎజెండాలో చేర్చడానికి వీల్లేద ని, పక్కన పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అనుమతులిచ్చే రాజ్యాంగ సంస్థలను పట్టించుకోకుండా సమావేశంలో పెడతామంటే కేంద్ర ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసిన రెగ్యులేటరీ యంత్రాంగాన్ని తక్కువ చేసి చూడటమేనని పేర్కొంది. భవిష్యత్తులో చట్టానికి భిన్నంగా చేయడానికి ఇది ఓ ఉదాహరణగా నిలిచిపోతుందని తెలిపింది. బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి రెండు తెలుగు రాష్ట్రాల

(మిగతా 2వ పేజీలో)

# ప్రపంచ దేశాలతోనే పోటీ



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి .. మెరుగైన పారిశ్రామిక విధానాలతో ముందడుగు**

**బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ .. రాబోయే రోజుల్లో డేటా సిటీగా మారనున్న నగరం**

**జీనోమ్ వ్యాలీలో 'ఐకార్' కొత్త యూనిట్‌కు భూమి పూజ**

మేడ్చల్ జిల్లా: రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో పోటీ పడాలనేదే తమ ప్రభుత్వ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇందుకోసం అధునాతన పారిశ్రామిక విధానాలు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటోందని, దేశంలో నే 33% టీకాలు, బల్క్ డ్రగ్స్‌లో 43% ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని, తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3 లక్షల 28 వేల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. మంగళవారం శామీర్‌పేట జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలాజిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ విస్తరణలో భాగంగా 1.75 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించనున్న కొత్త ప్లాంట్‌కు మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

### జీనోమ్ వ్యాలీతో మంచి గుర్తింపు

దేశంలో జీనోమ్ వ్యాలీలోనే టీకాల ఉత్తత్తి జరుగుతోందని, జీనోమ్ వ్యాలీ తెలంగాణకు మంచి గుర్తింపు తీసుకొచ్చిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచి ప్రపంచ దేశాలకు టీకాను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే తమ నిర్ణయాలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తోందని, నూతన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోందని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తోందని చెప్పారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ: మంత్రి శ్రీధర్‌బాబు

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ లక్ష్య సాధనలో ఐకార్ రూపంలో మరో అడుగు ముందుకు పడిందని, కొత్తగా 800 మందికి

(మిగతా 2వ పేజీలో)



## సీపీఐ నేత చందు రాథోడ్ దారుణ హత్య

**అతి సమీపం నుంచి కాల్పులు.. అక్కడికక్కడే కుప్పకూలిన వైనం**

**హత్యలో నలుగురు పాల్గొన్నట్లు ఆధారాలు**

**రంగంలోకి దిగిన పది ప్రత్యేక బృందాలు**

హైదరాబాద్ : సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేతావత్ చందు రాథోడ్ అలియాస్ చందు నాయక్ (50) దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ మలక్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలోని శాలివాహననగర్ పార్కులో వాకింగ్ పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తుండగా దుండగుల కాల్పుల్లో చనిపోయారు. కళ్లలో కారం చల్లిన నిందితులు అతి సమీపం నుంచి కాల్పులు జరపడంతో ఆయన శరీరంలోకి మూడు తూటాలు దూసుకుపోయాయి. ఈ హత్యలో నలుగురు ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు గుర్తించిన పోలీసులు.. పరోక్షంగా సహకరించిన వారి వివరాలు ఆరా తీస్తున్నారు. మూడేళ్ల క్రితం ఎల్బీనగర్ ఠాణాలో నమోదైన హత్య కేసులో చందు నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రతీకారం, భూ వివాదాలతోపాటు వివాహేతర సంబంధం కోణాన్ని పరిగణనలోకి తీసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, హతుడి కుటుంబీకులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా నర్సాయిపల్లికి చెందిన చందు.. భార్య నారీబాయి, కుమారుడు సిద్ధు, కుమార్తె సింధులతో కలిసి దిల్‌సుఖ్‌నగర్ సమీపంలోని విద్యుత్‌నగర్‌లో ఉంటున్నారు. ప్రస్తుతం సిద్ధు కెనడాలో ఎంటెక్ చదువుతుండగా... సింధు గ్రూప్స్‌కు సన్నద్ధమవుతోంది. చందు విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో, కార్మిక నాయకుడిగా సీఐటీయూలో పని చేశారు. ఎల్బీనగర్ ఏరియా సీపీఎం నాయకుడిగా నాగోల్ శ్రీ సాయినగర్‌లోని స్థలాల్లో పేదలతో గుడిసెలు వేయించారు. 2010లో సీపీఐలో చేరి భూపోరాటం చేసి

(మిగతా 2వ పేజీలో)





## భట్టి విక్రమార్కకు లీగల్ నోటీసులు పంపిన రామచందర్‌రావు



## బీసీల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తే వెంటనే కేంద్రాన్ని ఒప్పిస్తా

::: కేంద్ర మంత్రి బండి సంజయ్





# శేషనాగ్ సరస్సు అమర్ నాథ్ యాత్రలో
# ఒక ముఖ్యమైన మైలురాయి

**ఎత్తైన మంచు కొండలు ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి ఒక గొప్ప ప్రదేశం**

**మంచు రూపంలో ఉండే ఈ శివలింగాన్ని చూసేందుకు ఎన్నో సవాళ్లతో కూడిన ప్రయాణం.! దర్శించుకున్న వారి జన్మ ధన్యం..!**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అమర్ నాథ్ గుహ హిందువుల పుణ్యక్షేత్రం. ఈ గుడి భారత్ లోని జమ్మూ కాశ్మీర్ లో ఉంది. హిమాలయాల్లో దక్షిణ కశ్మీర్ కొండల్లో 3,888 మీటర్ల ఎత్తులో జమ్మూ కాశ్మీర్ రాజధానికి 141 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్షేత్రానికి పహల్ గాం గ్రామం నుంచి వెళ్ళాలి. హిందువులకు ఈ పుణ్యక్షేత్రం అతి పవిత్రమైనది. జీవితంలో ఒక్కసారైనా దర్శించాలని కోరుకుంటారు.ఈ గుహ చుట్టూ ఎత్తైన మంచుకొండలు ఉంటాయి. వేసవి కాలంలో తప్ప మిగిలిన సంవత్సరం మొత్తం మంచుతో కప్పబడే ఉంటాయి అమర్నాథ్ కొండలు. ఆ కాలంలోనే వేలల్లో భక్తులు కొండలు ఎక్కి అమర్నాథ్ గుహను చేరుకుంటారు. ఈ గుహలో ఉండే శివుడు మంచు రూపంలో ఉంటాడు. ఈ మంచు శివలింగాన్ని చూసేందుకు ఎన్నో సవాళ్ళతో కూడిన ప్రయాణం చేస్తారు భక్తులు. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తులు శేషనాగ్ సరస్సు వద్ద కొంత సమయం గడుపుతారు, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తారు, మరియు ఇక్కడి చల్లని నీటిలో స్నానం చేస్తారు. శేషనాగ్ సరస్సు అమర్‌నాథ్ యాత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి మరియు ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి ఒక గొప్ప ప్రదేశం. పర్యాటకుడు వంగూరి లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రకు జమ్ము ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే యాత్ర మార్గంలో నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించింది. దీంతో యాత్రికులు దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం, ఉత్తర కశ్మీర్‌లోని బాల్తాల్ మార్గం నుంచి కాలినడకన, లేదా పోనీల సాయంతో మంచు లింగం వద్దకు చేరుకుంటున్నారు ఆ శివుని వేడుకుంటారు




## నిబంధనలకు విరుద్ధంగా నడిపే టూ వీలర్స్ చర్యలు తీసుకోవాలి

### ఎంవిఐ వీరస్వామి కి వినతిపత్రం

మిర్యాలగూడ , జూలై 1 5:-( వార్త మిర్రర్) నిబంధనలకు కార్పొరేట్ సంస్థ అయిన ఓలా, ఉబెర్, రాపిడో, సంస్థ మిర్యాలగూడలో టూ వీలర్ వెహికల్స్ రవాణాకు వాడుతున్నారనీ చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆటో డ్రైవర్స్ స్థానిక మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరాస్వామికి వినతిపత్రం సమర్పించారు. వెహికల్స్, టూ వీలర్ వెహికల్స్ కేవలం సొంత పనులకు మాత్రమే వాడుకోవాలి ఎమర్జెన్సీ పర్పస్ లో ఫుడ్ డెలివరీ లేదా మెడిసిన్ డెలివరీ మాత్రం ఉపయోగించవచ్చన్నారు. అలా కాకుండా పబ్లిక్ క్యారేయింగ్ కు అలాంటి టు వీలర్ వెహికల్ ని వాడితే చట్టరీత్య నేరం ఎంవి యాక్ట్ సెక్షన్ 192 ఏ 66 ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారి 2 వీలర్ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రాపిడో సంస్థ వారికి నడిపేందుకు మిర్యాలగూడలో రవాణా శాఖ నుంచి ఎటువంటి పర్మిషన్లు లేవు ఆ సంస్థపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా బిఆర్టియు ఆటో యూనియన్ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయితగొని



ఏడుకొండలు మిర్యాలగూడ బస్ స్టాండ్ ఆటో అడ్డా ఇన్చార్జి మొహమ్మద్ యూసుఫ్, కిరణ్ షేక్ సయ్యద్ ప్రశాంత్ ఖాదర్ నాగరాజు, వెంకన్న, కుమార్ ఆటో డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు



## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

### ::: మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే 42 శాతం బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతేగాని బీసీలను మోసగిస్తామని చూస్తే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా పోతాయని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునితా బాల్ రాజ్, మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య బీరప్ప, ఉయ్యాల నవీన్ కూమార్ గౌడ్, మాజీ కోప్షన్ సభ్యులు పల్లే జంగయ్య గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సిరుర్ బాల్ రాజ్, బీసీ నాయకుడు కర్రె వెంకటేశ్ కుర్మా తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై సీఎం హోదాను మరిచి వ్యక్తిగత విషయాలు మాట్లాడటం సరి అయింది కాదు

మిర్యాలగూడ జులై 15:-(వార్తమిర్రర్) : మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి 3 ఫీట్లున్నారని ఆరోపించే సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని ఫీట్లున్నారో రాజగోపాల్ రెడ్డిని అడిగితే చెబుతారని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం హోదాను మరిచి రేవంత్ బిఆర్ఎస్ మాజీ సిఎం మాజీ మంత్రులు కేసీఆర్, కెటిఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలపై వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని కోటిరెడ్డి అన్నారు. సీఎం హుందాగావ్యవహరించాలని, జగదీశ్ రెడ్డి పై వ్యక్తిగత విషయాలపై మాట్లాడడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మోసం చేస్తుందని 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది, పరీక్షలు పెట్టింది బిఆర్ఎస్ అని, కేవలం నియామక పత్రాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పుకోవడం హాస్యస్పదమన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్స్ 42శాతం వెంటనే అమలు చేయాలి

### ::: మాజీ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప



బాలాపూర్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మాజీ కార్పొరేటర్ 7వ డివిజన్ సిద్దాల బీరప్ప అన్నారు. రాజ్యాంగ పరంగా కోర్టులలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తి మధ్యలో ఆగిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీర్మానం పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందించి గవర్నర్, రాష్ట్రపతి ద్వారా గెజిట్ తెప్పించి తొందరగా అమలు చేయాలన్నారు. కేవలం పంచాయతీ ఎన్నికల్లో లబ్ది పొందెందుకు రాజకీయ ఉపన్యాసాలు, ప్రకటనలు ఇవ్వటం కాకుండా బిసిలపై, బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలు వెళ్లాలన్నారు. దానికి అనుగుణంగా మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టంలో 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు, విద్యా ఉద్యోగాల్లో కూడా వర్తింపచేస్తున్నట్లు సవరణ చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలన్నారు. ఎన్నికల్లో లబ్ది చేకురెందుకు కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతూ మయమాటలు చేతున్నారు తప్ప బిసిలపై ప్రేమతో కాదని బిసి సోదరులు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం బిసిలపై ప్రేమ, బిసిలను అభివృద్ధి చేయాలనే కోరిక ఉంటే మొదట రాజ్యాంగ పరంగా చేయాల్సిన పనులు పూర్తి చేసి బిసి రిజర్వేషన్లు అమలు చేస్తూ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలన్నారు.



## గురుకులాలు, కస్తూర్బా గాంధీ, సంక్షేమ హాస్టల్లో భోజనం,మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### రాష్ట ప్రభుత్వం విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ ఆరోపించారు..

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 15 : గురుకులాలు, కస్తూర్బా గాంధీ,సంక్షేమ హాస్టళ్లు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరండం అందించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ తో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతా ఉన్నారు.విద్యార్థులకు సంఖ్యాగనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో సమస్యలకు నిలయాలుగా గురుకులాలు నెలకొన్నాయి చౌటుప్పల్ మండలం తుఫాన్ పేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో ఐదవ తరగతి బాలిక బిల్లింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నది.ఈ ఘటన నైట్ వాచ్మెన్ లేకనే అభద్రత కారణంగానే జరిగిందని అంటున్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత అని అన్నారు.మృతి చెందిన బాలిక కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. గురుకులాలు,సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖాయ్యూమ్,జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్,నాయకులు బర్రె రాజు,తదితరులు పాల్గొన్నారు.



## తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

### ::: ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన తల్లి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 15 : కొడుకులు, కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది. కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్, మహేష్, కోడళ్లు గంగ, గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని, సమరక్షణ చేయలేని వారికి జైలు శిక్ష, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు, కోడళ్లపై వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి), సెక్షన్ 4(1), సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని వృద్ధుల చట్టం అసిస్టెంట్ పద్మజ ను ఆదేశించారు. ఆ వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, సత్యనారాయణ తదితరులున్నారు.

## ఏకం స్వచ్ఛంద సంస్థ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 27న కృతిమ పాదాల పంపిణీ

మిర్యాలగూడ , జూలై 15:-(వార్తమిర్రర్) : అమెరికా సంయుక్త రాష్ట్రాల ఏకం స్వచ్ఛంద సంస్థ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న కృత్రిమ పాదాల లబ్ధిదారుల ఎంపిక శిబిరం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించనున్నట్టు రోటరీ క్లబ్ బాధ్యులు రంగా హరినాథ్, గౌరు దయాకర్, భవాని రాయపూడి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా పాదములు ఇచ్చేందుకు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని వారు పేర్కొన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యంకై 48 మురుగు నీరు ఇంకుడు గుంతలు

**::: ఎంపిడిఓ శర్మ**



మిర్యాలగూడ, జూలై 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం 48 గ్రామాలలో సంపూర్ణ పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురుగు కాలువల చివరన కాలువలో మురుగు నీరు పొర్లిపోకుండా, రోడ్లపై రాకుండా, పంట పొలాల కాలవలలోకి విడిచిపెట్టకుండా మురుగు నీరు ముగింపు సామూహిక ఇంకుడు గుంతలు(డ్రైన్ ఎండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ పిట్స్) సుమారు రూ. 44.16లక్షల వ్యయంతో నిర్మాణం చేయుటకు మిర్యాలగూడ మండలంలో 48 మంజూరైనట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ శర్మ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఒక్కొక్కటి అంచనాల విలువ కొలతలను బట్టి సుమారుగా రూ.92000లు ఉంటుందన్నారు. అందులో 70 శాతం స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రామపంచాయతీ నిధుల ద్వారా చెల్లించనునట్టు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అవసరం ఉన్న చోట గుర్తించి సహాయ ఇంజనీర్ పంచాయతీరాజ్ పర్యవేక్షణలో తవ్వించనున్నారన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు.



## పొన్నారంలో డ్రైడే గ్రామ కార్యదర్శి హరీష్..

మందమర్రి జులై 15: వార్త మిర్రర్ ప్రతినిధి : వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడేందుకే డ్రైడే కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామ కార్యదర్శి ఎస్ హరీష్ తెలిపారు. మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో డ్రైడే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం మూలంగా కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండడం మూలంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో, మురుగు కాలువలలో నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య, వేల్పుల శ్రీనివాస్, ఆశా వర్కర్ మాసు సుజాత లు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

**- ఏరియా జీఎం జి దేవేందర్-**

మందమర్రి జులై 15: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి భూగర్భ గనులలో విధులు నిర్వహించే కార్మికులు హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో మంగళవారం కాసిపేట 1, కాసిపేట 2 గనిలో విధులు నిర్వహిస్తూ 100 హాజర్లు పూర్తి చేయని కార్మికులకు నిర్వహించిన కుటుంబ సభ్యుల కౌన్సిలింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అందరి అదృష్టమని, యువ కార్మికుల తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగులు ప్రతినెల 20 హాజర్లు పూర్తి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## పేదల నివాస స్థలాల్లోని ఇళ్లను నిర్మించి ఇవ్వాలి...

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి...**

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బసవతారక నగర్ ప్రజలకు సంఘీభావ సభ...**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పేదల నివాసాల స్థలాల్లోనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శేర్లింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌల్దొడ్డి విలేజ్ పరిధిలోని బసవతారక నగర్ బస్తి వాసులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి అనంతరం వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు నివసిస్తున్న ప్రజల కు కావలసిన నివాస స్థలాన్ని ఇక్కడే ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ, ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో సంఘీభావ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు వామపక్ష నాయకులు మాట్లాడుతూ బసవతారక నగర్ ప్రజలు నివసిస్తున్న ప్రాంతాన్ని ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ భూమిగా గుర్తించడం తమ పోరాటానికి గుర్తింపును తెచ్చిందని వారు అన్నారు. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో అనునిత్యం పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తూనే ఉన్నామని వారు గుర్తు చేశారు.య పేదల పక్షాన అనునిత్యం పోరాటం చేసే ఎర్రజెండాను ప్రజల వద్దకు మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. బసవతారక నగర్ ప్రజలపై కొంతమంది పాలకపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు వారిపై కపట ప్రేమ కురిపిస్తూ వారి ఇంటి స్థలాన్ని కా చేయాలని ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు వారి వెంట నే ఉంటూ మీకు మెయిల్ చేస్తామని అనేక దొంగ హామీలు ఇచ్చారని వారు గుర్తు చేశారు. ప్రజలు ఏ పార్టీ ఎవరి పక్షాన పోరాడుతారో గుర్తుంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

**మున్నూరు కాపుల ఓరియంటేషన్ శిక్షణ తరగతులలో ప్రభుత్వ విప్**

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపులకు ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిఎస్పీ పిఎస్ మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, గాలి అనిల్ కుమార్ తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు మంజూరైన నిధులను చెక్కులను పంపిణి చేసిన పీసీసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈ. ఓ.శ్రీ సత్యనారాయణ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , శ్రీ నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పంపిణి చేసిన పీసీసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గౌరవ పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియజెశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేల కృషి చేస్తున్నారు అని , పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అన్ని రంగాలలో తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని పీ ఏ సీ చైర్మన్ గాంధీ కొనియాడారు.బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడలని అధికారులకు గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరణ..

**మత్తు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..**

**తల్లిదండ్రుల దృష్టి పిల్లలపై ఎక్కువగా ఉండాలి**




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదల కోసం ప్రభుత్వ పాఠశాలతో పాటు కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తమ కార్యక్రమాలు విస్తరిస్తున్నామని రోటరీ క్లబ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు తెలిపారు, మంగళవారం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హై స్కూల్లో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో కొత్త తరహా వ్యసనాలు విద్యార్థులను బాల్య దశను చిన్నాభిన్నం చేస్తున్నాయని. మత్తు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చి భారతదేశ ఉన్నతిని కాపాడగలుగుతారని తెలిపారు, సోషల్ మీడియా,టీవీ, ఫోన్ సిగరెట్, గుట్కా గంజాయి, డ్రగ్స్ లాంటివి యువతకు పెద్ద శత్రువులని వాటిని శత్రువుగా చూసినప్పుడే మీ భవిష్యత్తు బాగుంటుందని , సంస్కృతి హైస్కూల్లో ఏర్పాటు చేసేన కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా మీరు ఎప్పటికప్పుడు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్నా కౌన్సిలర్లకు చెప్పి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సెక్రటరీ వన శ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పుడు ఆందోళన కలత చెందవద్దని ప్రశాంతంగా మనసును నిశ్చలంగా ఉంచుకొని చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తల్లిదండ్రులను విద్యార్థులను సమాజాన్ని గౌరవించాలని సూచించారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ.. రోటరీ సేవలు తమ విద్యార్థులకు అందించడం సంతోషం వ్యక్తపరుస్తున్నాను తెలంగాణ రాష్ట్ర పోలీసు వారు మత్తు పదార్థాలపై కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని పిల్లల పట్ల తల్లిదండ్రులతో పాటు స్కూలు అధ్యాపకులు కూడా గమనించి నడుచుకోవాలని ఆయన సూచించారు. వారానికి ఒకసారి మత్తు పదార్థాలు మన జీవితంపై ఎలాంటి అనర్థాలకు దారితీస్తాయో క్లాసులు చెప్పే విధంగా ప్రతి స్కూలు నిర్ణయం తీసుకొని లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో మన జాగృతి కమిటీ సభ్యులు డాక్టర్ చల్లా గీత. అధ్యాపకులు .విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండి.

**ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,**

**విహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్**



ప్రత్యేక ప్రతినిధి జూలై 15:( వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంఆత్మకూర్ (యం ) మండలం సింగారం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పిఎస్ నాయకులు జామ సుధాకర్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంపీ ఎస్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూజులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా లో జరిగే జిల్లా సభ కు వృద్ధులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు.నూతనంగా విహెచ్పిఎస్, వృద్ధుల, వితంతువుల చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, వీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్,వీహెచ్పీఎస్ - చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులుజామ సుధాకర్, ఎంపీఎస్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ,బత్తుల స్వామి,కారుపోతుల నర్సింహ్మా,చాట్ల నారాయణ,మందుల రాజయ్య,వాకిటి మల్లా రెడ్డి,మందుల భిక్షపతి,ఎలాకొండ పాండు రెడ్డి,మందుల మల్లయ్య,కొలను చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాం చందర్**



మందమర్రి జులై 15: వార్త మిర్రర్ ప్రతినిధి : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కోరారు. మండలం లోని చిర్రకుంట గ్రామానికి చెందిన ఆగిడి లక్ష్మి కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును మంగళవారం ఆయన అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య, సీనియర్ నాయకులు కామెర బాలయ్య, దుర్గం సుధాకర్ లు పాల్గొన్నారు.



## ఏపిఓ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మందమర్రి జులై 15: వార్త మిర్రర్ ప్రతినిధి:

గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపీవో రజియా సుల్తాన ను కాంగ్రెస్ నాయకు లు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల డాక్టరేట్ సాధించిన ఈజిఎస్ ఎపివో రజియాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓ గా విధులు నిర్వహిస్తూ నిరుపేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా, వారి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి డాక్టరేట్ సాధించడం గర్వకారణం అన్నారు. మండలంలోని ప్రతి అధికారి తమవంతుగా సామాజిక సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, నాయకులు మాసు సంతోష్ కుమార్, రాజన్న కాపురపు సతీష్, నీలం ఆనంద్, రేగుంట రాజయ్య, ఉప్పరి శ్రీను లు పాల్గొన్నారు...



## ఆశ్రీ సొసైటీ ఆశ్రమంలో శ్రీ హన్సిణి జన్మదిన వేడుకలు

మియాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ నాగార్జున ఎన్క్లేవ్ కాలనీ బ్లూ స్టార్ రోడ్డులో గల ఆశ్రీసొసైటీ ఆశ్రమంలో చిన్నపిల్లల సమక్షంలో పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి సోదరుడు ముద్దంగుల గిరి అనిత దంపతుల కూతురు శ్రీ హన్సిణి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణ రెడ్డికి వారి కుటుంబం తరపున ఫ్రూట్ మిక్సీ గ్రైండర్ మరియు ఇతర సామాన్లు ఇప్పించడం జరిగినది ఈ పుట్టినరోజు వేడుకలలో ముద్దంగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రీ సొసైటీ ఆశ్రమం నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి ముద్దంగుల వంశజులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అసత్య ప్రచారం భగత్ మానుకోవాలి

## - యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్



మిర్యాలగూడ , జూలై 15:-( వార్త మిర్రర్) నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కన్ను మిన్ను కానక ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ను సాగర్ ప్రజలు పుట్టింటికి పంపించిన ఇంకా ఆయనకు బుద్ధి రాలేదని అన్నారు. కనీసం అవగాహన లేని భగత్ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం అలవాటు చేసుకున్నారని గతంలోనూ అనేకసార్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని సోషల్ మీడియాలో ప్రచారం కోసమే భగత్ ఆరాటం పోరాటమని అన్నారు. అభివృద్ధిపై చర్చించడానికి నోముల భగత్ స్థాయికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాదని తన స్థాయి అని రాజా రమేష్ యాదవ్ అన్నారు. గులాబీ నేతలే భగత్ ఏం చేసింది అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారన్నది నేటికీ బహిరంగంగానే చెబుతున్న విషయాన్ని భగత్ గుర్తుంచుకోవాలన్నారు. నాగార్జునసాగర్ కు వలస వచ్చిన నోముల భగత్ కు ఇక్కడి ప్రజలు ఆత్మగౌరవ పోరాటం విలువను గుర్తుచేసేలా ఓడించి నకిరేకల్ లో పుట్టింటికి పంపించిన విషయం భగత్ మరిచినట్లున్నారన్నారు.. అడ్డగోలుగా మాట్లాడి సోషల్ మీడియాలో రీల్స్ వైరల్ కోసం ప్రయత్నం చేస్తే వీపు విమానం మోత మోగిస్తామని అది కూడా భగత్ పింకు సోషల్ మీడియాలో వైరల్ చేసుకోవచ్చని అందుకు సిద్ధంగా ఉండాలని నోముల భగత్ కు వార్నింగ్ ఇస్తున్నట్లు రాజా రమేష్ యాదవ్ తెలిపారు. ఇన్ని రోజులు పెద్దాయన జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మంచితనంతోనే నోముల భగత్ నియోజకవర్గంలో తిరగ గలుగుతున్నారని లేదంటే ఎప్పుడో చెప్పు దెబ్బలు తినేవాడని రాజా రమేష్ అన్నారు. నాగార్జునసాగర్ అభివృద్ధి విషయమై చర్చించడానికి వచ్చేముందు నీటితో నోటిని శుద్ధి చేసుకుని చర్చకు రావాలని చర్చించడానికి తనతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీల అధ్యక్షులు అతని హయాంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, వామపక్ష పార్టీ నేతలతో కలసి హాలియా బస్టాండ్ లో చర్చిద్దామని సిద్ధంగా ఉన్నావా అని సిద్ధమైతే డేట్, టైం ఫిక్స్ చేయాలని నోముల భగత్ ను కోరారు.




## బిసి ప్రజా ప్రతినిధుల ఫోరం చలో హైదరాబాద్ మహా ధర్నాలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ ( బి సి పి ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42% బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద బీసిల మహాధర్నాలో పాల్గొన భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సూరపల్లి రమేష్, అధికం లక్ష్మీనారాయణ గౌడ్, నీల ఓం ప్రకాష్ గౌడ్, సామాజికత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, అబ్బ గాని వెంకటేష్ గౌడ్, కస్తూరి పండు, శ్రీకాంత్, పుల్ల ప్రవీ ణ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత బృందం వారిచే భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 15 : జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా , కార్యక్రమం పేరు అంకురం అందులో భాగంగా మంగళవారం రోజు రాయికల్ మండలం ఆలూరు పాఠశాల లో ఉన్న పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ, లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం - 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించడం జరిగింది, ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, చదివించాలి అనే విషయాలు చెప్పడం జరిగింది. హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది. మహిళ హక్కులు, రక్షణల గురించి, వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది. పోక్సో చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి, సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్ధాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది. 181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర హెల్ప్ లైన్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ హెడ్ మాస్టర్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి కేంద్ర బృందం శారద, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం 15 జూలై( వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీకి చెందిన రొమ్ముల కృష్ణయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 24000 రూపాయల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో ఎవరు అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందుల పాలు కాకూడదు అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం లో ప్రజా పాలన సాగుతుంది అని ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బీరప్ప, కందాల ఎల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, నీళ్ల గాలయ్య, మాజీ వార్డ్ మెంబర్ బాలగోని మల్లేష్, గుత్తి నరసింహ, ఐఎన్టీయూసీ మండల కోశాధికారి చెరుకుపల్లి సత్తయ్య, కోడూరు నరసింహ, కోడూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ ప్రెస్ క్లబ్ (రి) అధ్యక్షునికి సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 15 : జులై 9న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్లూజె(ఐజెయు) జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో రాయికల్ ప్రెస్ క్లబ్(రి) అధ్యక్షుడు నాగిరెడ్డి రఘుపతిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్లూజె(ఐజెయు)అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణచారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్, పవిత్ర, ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ ఫోటో పెట్టాలిబిజెపి నాయకులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని దేశ ప్రజలు కరోనా విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ రేషన్ బియ్యాన్ని నాటి నుంచి నేటికీ ఉచితంగా పంపిణీ చేస్తున్నారని ప్రతి రేషన్ దుకాణాల వద్ద ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని డిమాండ్ చేశారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు




## నిరుపయోగంగా స్వీపింగ్ మిషన్

మిర్యాలగూడ జూలై 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆవరణలో స్వీపింగ్ మిషన్ మ్యూజియంలో బొమ్మల నిరుపయోగంగా నిలిచి ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పాలకవర్గం సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో శాశ్వత, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు ఉన్న కూడ స్వీపింగ్ మిషన్ ను కొనుగోలుచేశారు. మిషన్ తో రోజూ ఉడ్చిన దాఖలాలు లేవు. ఊడిస్తే ప్రధాన తారు రోడ్డు మాత్రమే. ఊడ్చిన లేచే దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మన మున్సిపాలిటీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారని అనుకోవాలని కొనుగోలు చేశార ఎందుకు కోనుగోలు చేశారో, స్వలాభం ఉండేనా అర్థం కానీ పరిస్థితి.



## స్నేహితుల ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 15 : జగిత్యాల జిల్లా రాయికల్ ప్రతినిధి భూపతిపూర్ గ్రామానికి చెందిన కండ్ల భూమయ్య కొంత కాలం నుండి అనారోగ్యం పాలై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భూమయ్య కొడుకు రంజిత్ స్నేహితులు 2006-07 పదవ తరగతి స్నేహితులు కలిసి 10,000 ఆర్థిక సహాయాన్ని భూమయ్య కొడుకు రంజిత్ కి అందించారు. వీరు మాట్లాడుతూ స్నేహమంటే ఆనందంగా, ఉత్సాహం గా గడిపే సమయంలో చూపించటం కాదు కష్టాల్లో, బాధల్లో ఉన్నపుడు వారి వెన్నంటే ఉండి భరోసా కల్పిచటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రావణ్, గంగాధర్, రాజ్ కుమార్ ఉన్నారు.



## అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మాజీ మంత్రి

### -ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యమా? అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 5 ...మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగితే ఎలా సాగుతుంది? బాధ్యతగల వైఖరిని ప్రదర్శించాలి, అంటూ అధికారులను ఆమె హెచ్చరించారు.డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్డీపీ నాలా వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. నాణ్యతకు లోటుపడకుండా, వేగంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డి ఈ వెంకన్న, ఎ ఈ హరీష్, ఏ ఓ అరుణ, టీపీవో కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు వినయ్ సంపత్, రాకేష్, కళ్యాణ్, ఎస్ ఐ యాదగిరి, మేనేజర్ నాగేశ్వరరావుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీఐ ఫోరం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులుగా శ్యామ్ సుందర్ రెడ్డి

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్

వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి జులై 15 : సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులుగా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన దేవిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షులు బండిగారి వెంకటేష్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసి, హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనా శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతున బిజెపి

### సాగునీటి ప్రాజెక్టుల కోసం జిల్లాల అష్టదిగ్బంధం కు సిద్ధం కావాలి

### అసమానతలు లేని సమాజ నిర్మాణమే..కమ్యూనిస్టు లక్ష్యం

### జిల్లా 23వ, సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



దేవరకొండ జూలై 15 వార్త మిర్రర్ రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా 23వ,జిల్లా మహాసభ దేవరకొండ పట్టణంలోని అమరజీవి మందడి నర్సింహా రెడ్డి ప్రాంగణం (సాయి రమ్య ఫంక్షన్ హాల్)లో నిర్వహించారు.మహాసభ కు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు.మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో లిసాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్లు రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని ఈ జిల్లా నుండి కూడా లక్షలాది మంది త కమ్యూనిస్టులకు ఊహించని పరిణామాలుకెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ డిపిఆర్ ఆమోదించకుండా ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో అనేది స్పష్టత లేకుండానే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు 1800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని కేవలం నిధులు కేటాయించడమే కాకుండా కాల పరిమితి ప్రకటించి అధిక నిధులు కేటాయిస్తే తప్ప పూర్తి కాదని పేర్కొన్నారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించుకోవాలని ప్రయత్నంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్ట్ ప్రస్తావన ముందుకు వస్తుందని బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడితతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించ బోతున్నామని స్పష్టం చేశారు. ఈ మహాసభకు పల్లా దేవేందర్ రెడ్డి, టి వెంకటేశ్వర్లు, బొ ల్లె మంజుల అధ్యక్ష వర్గం వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,ఆర్ అంజ చారి,బొడ్డుపల్లి వెంకటరమణ, బంటు వెంకటేశ్వర్లు,బొల్లుగు నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, వల్లమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు నైపుణ్యాలను పెంపొందించడం చాలా అవసరం

### నేటి యువత అసాధారణమైన ఆర్థిక, సామాజిక, సంస్కృతిక సవాలను ఎదుర్కొంటున్నారు

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా ప్రముఖ విద్యా వేత్త, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో అరుగుల పైన, చెట్ల కింద మాట్లాడుకుంటున్న యువకులు తెలంగాణ వ్యాప్తంగా పెరుగుతున్నారు. సరైన నైపుణ్యాలతో కార్యాలయాల్లోకి ప్రవేశిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి అన్నారు. వారి వ్యక్తిగత అభివృద్ధి ప్రపంచ పురోగతికి అపరిమితంగా ఉంటుందన్నారు. ఉత్పాదకతను పెంచడం అసమానతను తగ్గించడం నుండి వ్యాపారాలను సృష్టించడం సమాజాలను మెరుగుపరచడం వరకు వారి ప్రతిభ మరియు ఆలోచనలు తీసుకువచ్చే ప్రయోజనాలకు అంతులేదు అన్నారు విద్య ద్వారా యువత అవకాశాలతో చురుకుగా పాల్గొనడానికి వారి సామర్థ్యాన్ని నిజంగా నెరవేర్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను పొందగలరు అన్నారు. ముఖ్యంగా నేటి యువత అసాధారణమైన ఆర్థిక, సామాజిక, సంస్కృతిక సవాలను ఎదుర్కొంటున్నారు. జీవితంలో అభివృద్ధి చెందడానికి వారికి ప్రాథమిక అక్షరస్యత, సంఖ్యాశాస్త్రం, డిజిటల్ వ్యక్తుల మధ్య నైపుణ్యాలు వంటి అనేక రకాల నైపుణ్యాలు పెంపొందించాలని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ప్రాపర్టీ సురేష్ గౌడ్



## బోనాల పండుగకు డీసీపీ సునీత రెడ్డిని ఆహ్వానించిన బోర రవి మాదిగ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 5 ... డీసీపీ సునీత రెడ్డి ని ఏసీబీ జానకి రెడ్డి ని బాలాపూర్ సిఐ సుధాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది గురువారం 17/7/2025 నాడు బాలాపూర్ మండలం మరియు బాలాపూర్ గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర రవి మాదిగ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మహిళా నాయకురాలు జై ఇంద్ర ఆనంద్ పట్వారి కృష్ణ యాదవ్ పట్వారి ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ జరిపించాలి

### డిటిడబ్ల్యూ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం



దేవరకొండ జూలై 15 వార్త మిర్రర్ :దేవరకొండ గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి,విద్యార్థులకు జరిగిన ఫుడ్ పాయిజన్ పైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిటిడబ్ల్యూ చత్ర కి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్లి మాట్లాడుతూ చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి మాట్లాడుతూ,....దేవరకొండ నియోజకవర్గం లో ముదిగొండ లో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాల లో సుమారు 50 మంది గిరిజన బాలికల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటన పైన విచారణ జరిపించాలని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు.ఫుడ్ పాయిజన్ విచారణ పైన సమగ్ర విచారణ జరిపించి ఘటన సంబంధించిన బాధ్యయులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేద మధ్యతరగతి చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వసతిగృహ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని పదేపదే జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల డిటిడివోలు చెబుతున్న ఏమాత్రం చెవిన పెట్టకుండా మేము ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టు వ్యవహరిస్తున్న ఎస్సీ,ఎస్టీ,బీసీహెచ్ డబ్ల్యూఓలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానికంగా ఉండని హెచ్ డబ్ల్యూఓ లపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పొట్ల రాకేష్, నక్క గణేష్, బి. అనీల్, పొట్ల రాము,చిమట శివ,చరణ్,అనీల్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 15 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 13,వ వార్డు వెంకటరమణ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ్, మోగుదాల రమేష్, వర్కాల కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజ్, సంధగల్ల సతీష్,పాక చిరంజీవి, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య, తూర్పునూరు రవి గౌడ్, ఆంజనేయులుచారి, గోపాల్,గోవింద్, వెంకటేశం,బాబు,రమేష్ గంగారం,నాగేష్ మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు.



## వీరన్నగుట్ట పోచమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి 20 వేలు విరాళం అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ 15 జులై :మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ లోగల శ్రీ పోచమ్మ తల్లి ఆలయాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులకు కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా 20 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ వారికి అందజేశారు. డివిజన్ ప్రజలందరిపై ఆ పోచమ్మ తల్లి దీవెనలు ఉండాలనిఅందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని రఘువీర్ రెడ్డి అమ్మవారిని కోరారు .ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, నరేష్, నర్సింహ, శ్రీకాంత్ యాదవ్, సత్యం, బాలాజీ, అఖిల్, నాగేంద్ర చారి, ఆలయ కమిటీ వారు, కాలనీ సంక్షేమ సంఘం వారు, కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగున్నారు.



## గంగదేవమ్మ గుట్ట ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

### ::: సబ్ కలెక్టర్ అమిత్ కు గ్రామస్తుల విన్నపం

మిర్యాలగూడ , జూలై 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామ శివారులోని గంగమ్మ తల్లి గుట్టకు చెందిన భూమి సర్వే చేసి ఆక్రమించేందుకు కొంత మంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి రాములు ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో 130 యాదవ కుటుంబాలు వంద సంవత్సరాలుగా పూర్వీకులు గంగమ్మ తల్లినీ ప్రతిష్ఠించుకుని గుట్టకు గంగదేవమ్మ గుట్టగా నామకరణం చేసుకుని 2 సంవత్సరాలకు ఒక సారి గంగమ్మ జాతర చేసుకుంటారని తెలిపారు. కొందరు వ్యక్తులు గుట్ట భూమిని ఆక్రమించేందుకు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని విచారణ జరిపి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె.రామకృష్ణ, బడుగుల లింగయ్య, ఎం.సైదులు, పీ.మల్లయ్య, సిహెచ్. శేఖర్, రవికాంత్, కేశయ్య, వెంకటయ్య, వీరయ్య,గంగయ్య, సయిదమ్మ, రాజు, ప్రభాకర్, పగడాల రామలింగయ్య, ఎల్లమ్మ తదితరులున్నారు.



## పారిశుద్ధ్య, ఓవర్ హెడ్ ట్యాంకు పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, జూలై 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ, హైదలపూర్ లో అమృత్ పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ పొడి, తడి చెత్తా వేరు వేరుగా చేసి మున్సిపల్ చెత్తా సేకరణ వాహనాలలో వేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, నాయకులు ఎండి.ఇబ్రాహీం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గోపగోని సుజాత ఆశయాలను సాధిస్తాం: సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,గోశిక కరుణాకర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 15 : చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత మూడవ వర్ధంతి సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,గోశిక కరుణాకర్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ కమ్యూనిస్టులను విమర్శించడం చాలా సులభం కానీ ఈ కాలంలో కమ్యూనిస్టుగా పుట్టడం, కమ్యూనిస్టుగా మరణించడం,అంటే మహాత్ములతో సమానమని అన్నారు.గోపగోని సుజాత వార్డు సమస్యల మీద అనేక ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించిన గొప్ప మహిళ నాయకురాలని అన్నారు. ఆమె పోరాటాల ఫలితంగా రెండవసారి తన భర్త గోపగోని లక్ష్మణ్ ని మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచి సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమరజీవి గోపగోని సుజాత ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు శాఖ కార్యదర్శి ఎం డి ఖాయం అధ్యక్షత వహించగా. నాయకులు. చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బండారు నరసింహ, ఉష్కాగుల శ్రీను, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్, మాజీ వార్డు మెంబర్. జట్టంగి కృష్ణ, బత్తుల విప్లవ్, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, ఎండి కాసిం, మహేష్, గంట శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది..



## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 15 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ భవనంలో చైర్మన్ పాలకూర్ల మురళి చేతుల మీదుగా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన బండ్ల కృష్ణ తన స్వగృహంలో అమ్మ అనే పేరుతో గ్రంథాలయాన్ని స్థాపించారు ఈ విషయం తెలుసుకున్న చైర్మన్ పాలకూర్ల మురళి వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 100 పుస్తకాలను బండ్ల కృష్ణ కు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చరవానికి దూరంగా ఉండాలని పుస్తకలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. తన ఇంట్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన బండ్ల కృష్ణకు మురళి ప్రత్యక్షంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్,సిలువేరు శ్రీనివాస్ , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..